జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

సోమవారం | 21-4-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 316 పేజీలు: 4 వెల: రూ.7

# పుట్టగొడుగుల్లా.. స్పా సెంటర్లు!



* స్పా సెంటర్లలో అనైతిక కార్యకమాలు
* మసాజ్ సెంటర్లు జిల్లాలో అనధికారికంగా నిర్వహణ
* యువతను ఆకట్టుకునేలా ప్రకటనలు
* పర్యవేక్షణ లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలు
* చూసీచూడనట్టు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు

**శ్రీకాకుళం క్రైం, ఏప్రిల్ 20 (వార్త):** మారుతున్న కాలాన్ని బట్టి విలాసవంతమైన జీవితానికి శ్రీమంతులు, యువత అలవాటు పడ్డారు. శ్రీకాకుళం నగరంలో కూడా మసాజ్ కేంద్రాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. కొన్ని మసాజ్ సెంటర్లలో కస్టమర్లకు మసాజ్ మాత్రమే చేస్తున్నారు. కొన్ని మసాజ్ సెంటర్లలో ఆనైతిక కార్యకలాపాలు జరుగుతున్నాయని చాలా కాలంగా పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. యువతకు ఆకట్టుకునేలా ప్రకటనలు చేస్తూ మసాజ్ సెంటర్లకు రప్పిస్తున్నారు. చాలా వరకూ స్పా సెంటర్లు అనధికారికంగానే నిర్వహిస్తున్నారు. బయట పేరొకటి.. లోపల చేస్తున్నది మరొకటి అన్న విమర్శలు ఉన్నాయి. అయితే ఇంతకాలం కొందరు అధికారులు చూసిచూడనట్లు వదిలేశారని, కొందరు మసాజ్ సెంటర్‌ల నిర్వాహకుల దగ్గర మామూలు వసూలు చేసి వదిలేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. స్పాలపై పర్యవేక్షణ లేకపోవడం, రెగ్యులర్ తనిఖీలు లేకపోవడంతో నిర్వాహకులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఇటీవల ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి స్వయంగా శ్రీకాకుళం నగరంలోని లాడ్జీలకు వెళ్లి రికార్డులు తనిఖీ చేశారు. జిల్లావ్యాప్తంగా లాడ్జీలపై దాడులు చేయించారు. ఇదేవిధంగా మసాజ్ సెంటర్లపై దృష్టి సారిస్తే నిర్వాహకుల వ్యవహారం బయటపడవచ్చని పలువురు పేర్కొంటున్నారు.

## గతంలో కొన్ని సంఘటనలు..

ప్రస్తుతం 'స్పా' పేరుతో నడుస్తున్న కేంద్రాల్లో అసాంఘిక కార్యకలాపాలు, వ్యభిచార వ్యవహారాలు ఎక్కువైపోతున్నాయి. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఇటీవలి కాలంలో పోలీసులు నిర్వహించిన దాడులు ఈ వాస్తవాలను బహిర్గతం చేశాయి.

2023 ఏప్రిల్ 10న ఒంగోలులో ఒక స్పాలో జరిగిన పోలీస్ దాడిలో 5 మంది మహిళలు, 4 మంది పురుషులు వ్యభిచారంలో పాల్గొంటూ పట్టుబడ్డారు.

2023 జూన్ 5న తిరుపతిలో రేణిగుంట రోడ్డులో నడుస్తున్న ప్రముఖ స్పాలో పోలీసులు దాడిచేసి, రెడ్ లైట్స్, విడిపోయిన గదులు, ఖాళీ రిజిస్టర్‌లు గుర్తించారు.

2023 అక్టోబర్ 12న హైదరాబాద్, కూకట్‌పల్లి కెపిహెచ్బి లోని ఒక స్పాలో, కస్టమర్లవలె వెళ్లిన పోలీసుల బోగస్ ఆపరేషన్‌లో వ్యభిచార ముఠా దొరికిపోయింది. ముగ్గురు మహిళలు రక్షించబడ్డారు. 2024 జనవరి 7న మసాబ్ ట్యాంక్, హైదరాబాద్‌లో స్పా ముసుగులో నడుస్తున్న కేంద్రంపై జరిగిన దాడిలో 4 మంది మహిళలు బయటపడగా, నిర్వాహకులను పోలీసులు అరెస్ట్ చేశారు. 2024 మార్చి 2న కృష్ణా జిల్లా, గుడివాడలో ఒక అనుమానాస్పద స్పాలో దాడిచేసిన పోలీసులు, సంబంధిత వ్యక్తుల వద్ద లైసెన్సులు లేవని గుర్తించి కేసు నమోదు చేశారు. అలాగే విశాఖలో పలు మసాజ్ కేంద్రాల్లో పోలీసులు దాడులు చేశారు.

# శ్రీకూర్మంలో తాబేళ్ల.. మృత్యువాత



* రెండు రోజుల్లో 15 మృతి
* గుట్టుగా దహనం చేసేస్తున్న సిబ్బంది
* కొరవడిన ఆలయ ఈవో, కాంట్రాక్టర్ పర్యవేక్షణ
* కలవరపడుతున్న భక్తులు

**శ్రీకాకుళం/గార, ఏప్రిల్ 20 (వార్త):** శ్రీకూర్మం కూర్మనాథ క్షేత్రంలో రెండు రోజుల్లో 15 నక్షత్ర తాబేళ్లు మృత్యువాత పడ్డాయి. ఆదివారం ఉదయం మృతి చెందిన కొన్ని తాబేళ్లను అక్కడ పని చేసే ఓ వ్యక్తి శ్వేతపుష్కరిణి ఒడ్డున పడేయడాన్ని భక్తులు గమనించారు. అక్కడకు వెళ్లి చూడగా ఏడు మృతి చెందిన తాబేళ్లు, కాలిపోయిన స్థితిలో మరో 9 తాబేళ్ల కళేబరాలు కనిపించాయి. వెంటనే వారు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. కూర్మనాథ క్షేత్రం పార్కులో 187 వరకు నక్షత్ర తాబేళ్లు ఉన్నట్లు సిబ్బంది చెబుతున్నారు. వీటి సంరక్షణ బాధ్యతలను ఓ కాంట్రాక్టర్‌కు అప్పగించారు. ఆయన పర్యవేక్షణ కొరవడిందని, ఈవో అందుబాటులో ఉండడం లేదన్న భక్తులు విమర్శలు చేస్తున్నారు. ఇకనైనా దేవదాయ శాఖాధికారులు స్పందించి నక్షత్ర తాబేళ్ల మృతికి గల కారణాలపై ఆరా తీసి వాటిని సంరక్షించాలని భక్తులు కోరుతున్నారు.

# 26న జిల్లాకు చంద్రబాబు రాక

* మత్స్యకార భరోసా పంపిణీకి ఏర్పాట్లు
* ఎచ్చెర్ల నియోజకవర్గంలో సభకు స్థల పరిశీలన

**శ్రీకాకుళం, ఏప్రిల్ 20 (వార్త):** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 26న ఎచ్చెర్ల నియోజకవర్గంలో పర్యటించనున్నారు. తీరప్రాంత మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఇచ్చే భృతిని రెట్టింపు చేసి మత్స్యకార భరోసా కింద లబ్ధిదారులకు రూ.20వేలు చొప్పున అందజేయనున్నారు. మత్స్యకారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోనున్నారు. ఈ విషయాన్ని మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలోని బుడగట్లపాలెం, జీరుపాలెం, కొవ్వాడ తదితర సముద్ర తీర గ్రామాలను ఆదివారం ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, ఆర్డీవో కె.సాయిప్రత్యూష పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.గోపాల్, జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, మండల టీడీపీ అధ్యక్షుడు బెండు మల్లేశ్వరరావు, స్థానిక సర్పంచ్ అల్లుపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో హెచ్చరిక బ్యానర్లు

**భామిని, ఏప్రిల్ 20 (వార్త):** మండలంలో గత కొన్ని రోజులుగా ఏనుగుల గుంపు సంచరిస్తున్న నేపథ్యంలో బత్తిలి ఎస్ఐ డి.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో హెచ్చరిక బ్యానర్లను పోలీసులు ఏర్పాటు చేశారు. బిల్లుమడ, పాత బిల్లుమడ, నేరడి-బి, సింగిడితో పాటు పలు గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేసేందుకు హెచ్చరిక బ్యానర్లు ఏర్పాటు చేసినట్లు పోలీసులు చెప్పారు. ఏనుగులను రెచ్చగొట్టేలా చేస్తే దాడి చేసే అవకాశం ఉందన్నారు.




# ఘనంగా చంద్రన్న జన్మదిన వేడుకలు

**మెళియాపుట్టి, ఏప్రిల్ 20 (వార్త):** టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను ఆదివారం మెళియాపుట్టిలో ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపారు. మెళియాపుట్టి మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలి వద్ద మండల యువత అధ్యక్షుడు బస్వ పరమేష్ రెడ్డి నేతృత్వంలో ఆ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాజీ మండలధ్యక్షులు సలాన మోహన్ రావు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ మండల అధ్యక్షులు బైరిసింగి లక్ష్మీనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఉర్లాన వసంత్, మాజీ మండల ఉపాధ్యక్షులు బైరిసింగి దినకర్, సీనియర్ నాయకులు బసవ భాస్కర్ రావు, ఎస్. రామ్మోహన్, శంకర్, పలువురు నాయకులు, దేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## నౌక మునిగిన ప్రాంతంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు



**సోంపేట, ఏప్రిల్ 20 (వార్త):** శతాబ్దం క్రితం బారువ సముద్రంలో మునిగిన ఎస్ఎస్ చిలక అనే నౌక మునిగిన ప్రాంతంలో సుమారు 75 అడుగులు లోతుకు వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదినం ఫ్లెక్సీని లివింగ్ అడ్వెంచర్స్ వ్యవస్థాపకుడు మాజీ నేవీ ఉద్యోగి బలరామనాయుడు ఆవిష్కరించారు. వినూత్న రీతిలో చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియజేయడం పర్యాటకులకు ఆకర్షించింది.



## అనితర సాధ్యుడు చంద్రబాబు

**పలాస, ఏప్రిల్ 20 (వార్త):** అనితర సాధ్యుడు చంద్రబాబు నాయుడని రాష్ట్ర శ్రీశైన సాధికారిక కమిటీ మెంబర్ బూర్ల కృష్ణంరాజు అన్నారు. ఆదివారం కిష్టిపురం గ్రామంలో ముఖ్యమంత్రి 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా కుంగిపోయి అభివృద్ధి అగమ్యగోచరంగా తయారై శాంతిభద్రతలు క్షీణించిపోయిన ఒక రాష్ట్ర ప్రగతిని పునర్జీవింప చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యపడిందన్నారు. నాలుగో పర్యాయం ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న చంద్రబాబు విజన్, నిరంతరం పనిలో చూపే ఉత్సాహం అద్భుతమన్నారు. భవిష్యత్తును ముందుగానే అంచనా వేసి అందుకు అనుగుణంగా వ్యవస్థలను నడిపించే విధానం స్ఫూర్తిదాయకంని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో నిమ్మడ బాబురావు, ప్రసాదు, శ్యామ్, లక్ష్మీనారాయణ గ్రామస్తులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.





## చంద్రబాబు.. విజన్ వున్న నాయకుడు

**గార, ఏప్రిల్ 20(వార్త):** దేశంలోనే ఒక విజనరీ లక్ష్యంగా చేసుకొని పరిపాలన చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని గార మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లోపింటి రాధాకృష్ణారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను కళింగపట్నం కోదండ రామాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఆలయంలో ముఖ్యమంత్రి గోత్ర నామాలతో విశిష్ట పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ వాణిజ్య విభాగం జిల్లా కార్యదర్శి పొట్నూరు కృష్ణమూర్తి, పి. వైకుంఠరావు, గొల్లంగి వేంకటేశ్వరరావు, టీ.వి.ఎస్ ప్రసాద్లతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని పూజలు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 20 (వార్త):** చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ శ్రీకాకుళం నగరంలోని పెద్దమ్మ గుడిలో 31న డివిజన్ ఇంచార్జి విభూతి సూరిబాబు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే చంద్రబాబు జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రభూషన్, సుభాష్, శంకర్, రమేష్ , డివిజన్ పెద్దలు పాల్గొన్నారు.






## సేంద్రీయ వ్యవసాయం మేలు

### వైఎస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవరప్రసాద్

**కొత్తూరు, ఏప్రిల్ 20 (వార్త):** మండల కేంద్రంలో కొత్తూరు గ్రామ పంచాయతీలోని సీతారామాలయ ప్రాంగణంలో వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసి వరప్రసాద రావు, లోతుగెడ్డ లక్ష్మీ నారాయణ నాయుడు ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు మాట్లాడుతూ రసాయనిక వ్యవసాయం శృతిమించి చేయడం పంటలు దిగుబడి పెరుగుతుందని, అయితే భూమి విషతుల్యం అవుతుందని, అది మానవ జాతి మనుగడకే ప్రమాదంగా మారుతుందన్నారు. దీన్ని రైతులు గ్రహించి సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని కోరారు. రైతులంతా కలిసి వ్యవసాయంపై అవగాహన పెంచుకొని ప్రకృతి వ్యవసాయాన్ని అలవాటు చేసుకుని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలన్నారు. సదస్సులో రైతులు ప్రస్తావించిన సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సదస్సులో లోతుగడ్డ తాతబాబు, పొగిరి అర్జున్, బోర శ్రీరాములు, పడాల వెంకట క్రిష్ణ, జి మన్మధ రావు, ఎల్.ఆనంద్ లతో పాటు కొత్తూరు గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

## ఛలో లుంబూరు పోస్టర్ ఆవిష్కరణ




**సీతంపేట,ఏప్రిల్ 20 (వార్త):** లుంబూరులో ఈనెల 23న జరగబోయే జనసేన పార్టీ బహిరంగ సభ కార్యక్రమానికి సంబంధించి పోస్టర్‌ను ఏపీ తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు గర్భాన సత్తిబాబు ఆదివారం సీతంపేటలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన సభకు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీతంపేట జనసేన పార్టీ మండల అధ్యక్షులు మండంగి విశ్వనాథం, కుమార్, శ్రీకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్వో ప్లాంట్ ప్రారంభం

**కొత్తూరు, ఏప్రిల్ 20 (వార్త):** కొత్తూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రోగులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దాతలు స్పందించాలని కోరారు. దీనికి గాను తెలుగుదేశం నేత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రతినిధి గోగుల వరప్రసాద్ నాయుడు ఆసుపత్రికి ఆర్ఓ ప్లాంట్ ను ఇచ్చి తన ఉదారతను చాటుకున్నారు. అలాగే కొత్తూరు సమీపంలోని పులిపుట్టి గ్రామంలో గల ముక్కుడి పోలమ్మ అమ్మవారి గుడి వద్ద కూడా ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్లాంట్‌ను పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ప్రారంభించారు. గోగుల వర ప్రసాదరావు తన తండ్రి మాజీ యంపిపి, ఆలయ కమిటీ చైర్మన్ గోగుల చల్లం నాయుడు జ్ఞాపకార్థం దీన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయకృష్ణ మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. గుడికి వచ్చే భక్తులు శుద్ధి జలం వినియోగించుకోవాలని అన్నారు. అలాగే ప్లాంట్ ఏర్పాటు చేసిన వర ప్రసాదరావు నాయుడును ఎమ్మెల్యే జయకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సవర ముఖలింగం, పులిపుట్టి సర్పంచ్ సవర బాజన్న, పొగిరి రవితో పలువురు గిరిజన నేతలు, జనసేన నాయకులు పాల్గొన్నారు.



## 22న జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు జిల్లా పర్యటన

**శ్రీకాకుళం, ఏప్రిల్ 20(వార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఈనెల 22న శ్రీకాకుళం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి జిల్లాలోని ముఖ్యమైన నీటిపారుదల ప్రాజెక్టులను సందర్శించి, వాటి పురోగతిని సమీక్షిస్తారు. అలాగే, సంబంధిత శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి, ప్రాజెక్టుల అమలులో ఉన్న సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటారు. మంత్రి 22వ తేదీ రాజమండ్రి నుండి శ్రీకాకుళం చేరుకుని, వంశధార ఎడమ కాలువ, హిరమండలం రిజర్వాయర్ పనులను తనిఖీ చేస్తారు. అనంతరం, జిల్లా పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం మీడియా ప్రతినిధులతో మాట్లాడిన తర్వాత, విజయనగరం బయలుదేరుతారు.

## వ్యవసాయ శాఖ భవన సముదాయం ప్రారంభం

**సోంపేట, ఏప్రిల్ 20 (వార్త):** సోంపేట జింకీభద్ర రోడ్డులో రూ.60 లక్షల రూర్బన్ నిధులతో ఏడేళ్ల క్రితం నిర్మించిన సోంపేట వ్యవసాయ శాఖ భవన సముదాయాన్ని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన నాయుడు, ప్రభుత్వ విప్ బెందాలం అశోక్ బాబు, జిల్లాకలెక్టర్ దినకర్ పుండకర్, సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, శాసనమండలి సభ్యులు నర్తు రామారావు, మండల పరిషత్ అధ్యక్షులు నిమ్మన దాసు, రెవెన్యూ డివిజనల్ అధికారి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి రాజు ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప కార్య నిర్వాహక ఇంజినీర్ రామకృష్ణ, జిల్లా వ్యవసాయాధికారి కె. త్రినాథస్వామి, వ్యవసాయ సహాయ సంచాలకులు కే.జగన్ మోహనరావు, టి. భవానీ శంకరరావు, మండల వ్యవసాయాధికారి బి.నరసింహమూర్తి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఈశ్వరమ్మ, మాజీ ఎంపిపి శ్రీనివాస్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, సోంపేట మాజీ జెడ్పీటీసీ సభ్యులు సూరాడ చంద్రమోహన్, మద్దిలి నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## నాయీ బ్రాహ్మణులకు న్యాయం చేయండి



**సోంపేట, ఏప్రిల్ 20 (వార్త):** రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాల కన్నా అత్యంత వెనుకబడి ఉన్న నాయీ బ్రాహ్మణ సామాజివర్గానికి న్యాయం జరిగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాలని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు నాయి బ్రాహ్మణ బీసీ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కుప్పిలి వెంకటరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోంపేటలో ఆదివారం మంత్రిని కలసిన ఆయన జిల్లాలో నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అత్యంత వెనుకబడి కులాలైన నాయి బ్రాహ్మణ, రజక, మేదర, కుమ్మరి, గంగిరెడ్ల , కులాలు విభజన చేసి న్యాయం చేయాలన్నారు. వెనుకబడిన కులాలన్నింటిని ఎ కేటగిరీలో చేర్చాలని కోరారు.

# టీడీపీ నాయకులే భూ ఆక్రమణదారులు

*** మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు * సూదికొండకు బయలుదేరిన వైసీపీ నేతలు * పలువురు నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు * పోలీసులతో మాజీ మంత్రి సీదిరి వాగ్వాదం**

**పలాస, ఏప్రిల్ 20 (వార్త):** పలాస పురుషోత్తపురం రెవెన్యూ పరిధిలోని భూములను టీడీపీ నాయకులే ఆక్రమించుకున్నారని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఆరోపించారు. ఆదివారం చలో సూది కొండ కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. మాజీ మంత్రి ఇంటి నుంచి బయలుదేరుతుండగా పోలీసులు అడ్డుకోగా పోలీసులతో వాగ్వాదానికి దిగారు. సూదికొండ ను బోడి కొండగా తయారు చేశారని మాజీ మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. సూది కొండ మూడు నెలల కాలంలో రూపం కోల్పోయిందని, తవ్వకాలను అడ్డు కున్నందుకు





తమపై బురద చల్లారని విచారం వ్యక్తం చేశారు. అక్రమ తవ్వకాలను ఆపడం తప్పా అని ప్రశ్నించారు. అక్రమ గ్రావెల్ త్రవ్వకాలకు, గ్రావెల్ క్వారీకి పర్మిషన్ ఇవ్వడానికి తహశీల్దార్‌కు ఏం హక్కు ఉందని ప్రశ్నించారు. ప్రభుత్వ జీవో ప్రకారం ప్రభుత్వంపై ఆరోపణలు వస్తే కలెక్టర్ స్థాయి అధికారులు ఖండించాలని గుర్తు చేశారు. గతంలో ఇదే తహశీల్దార్ హయాంలో ఆన్ లైన్ ప్రక్రియ ప్రారంభమైందని, భారీగా అక్రమాలు, అవకతవకలు జరిగాయని ఆరోపించారు. అప్పుడు జరిగినటువంటి అక్రమాలకు మున్సిపాలిటీ ప్రజలు మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. సూది కొండ (పురుషోత్తపురం)లో పేదల భూములు కొల్లగొట్టి గ్రావెల్ తవ్వకాలకు అవకాశం ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీకి చెందిన ముగ్గురు నేతలు సుమారు తొమ్మిది ఎకరాలకు పైగా ఆక్రమించేసి పేదలకు అమ్మేశారన్నారు. కేంద్రీయ విద్యాలయం కోసమని, పేదలు కొనుక్కున్న ఇళ్ల స్థలాలను బలవంతంగా లాక్కొన్నారని, అసలు ఇక్కడ కేంద్రీయ విద్యాలయం మంజూరు కాలేదని అన్నారు. భూ అక్రమణకు పాల్పడిన టిడిపి నాయకులపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని, పేదలందరికీ భూములు పంచి పెడతామన్నారు. పెద్ద ఎత్తున వైసిపి శ్రేణులు పాల్గొన్న నేపథ్యంలో సూది కొండలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా కాశీబుగ్గ డిఎస్పీ వెంకట అప్పారావు ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బత్తిని లక్ష్మణ్, షిప్ప గోపి, అంబటి ఆనందు, పైల వెంకటరమణ (చిట్టి ), ఉంగసాయి కృష్ణ, పెద్ద సంఖ్యలో వైసిపి అభిమానులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకులపై బురదజల్లొద్దు

**పలాస, ఏప్రిల్ 20 (వార్త):** టిడిపి నాయకులపై బురదజల్లే ప్రయత్నాలు విరమించుకోవాలని ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు వైసీపీ నాయకులకు హితవు పలికారు. పలాస టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో కేంద్రీయ విద్యాలయం కోసం ఆ భూములను కేటాయించడం జరిగిందని చెప్పారు. వైసీపీ నాయకులు నిత్యము టిడిపి నేతలపై ఆరోపణలు చేయడం తప్పితే అభివృద్ధిని చూడడం లేదని మండిపడ్డారు. ఎమ్మెల్యే కలెక్టర్‌ను ఒప్పించి కేంద్రీయ విద్యాలయం కోసం సూది కొండ అనువైన ప్రదేశం అని చెబుతూ తన మన భేదం లేకుండా ఏ పార్టీ వాళ్ళు ఉన్నా ఆక్రమణలపై తొలగించాలని కోరారన్నారు. మాజీ కౌన్సిలర్ లోడగల కామేశ్వరరావు మాట్లాడుతూ సూది




కొండపై ఎలాంటి అక్రమాలు జరగలేదన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు గాలి కృష్ణారావు, కొండే నర్సింలు, బడ్డ నాగరాజు, సప్ప నవీన్, జి సూర్యనారాయణ, అంబటి కృష్ణమూర్తి, సవర రాంబాబు, డి శంకర్ పెద్దరులు పాల్గొన్నారు.

# తాబేళ్లకు సంరక్షణకు బీచ్ ఫెస్టివల్

**సోంపేట, ఏప్రిల్ 20 (వార్త):** తూర్పు తీరంలో పర్యావరణ పరిరక్షణకు ఒక ప్రత్యేక వేదికగా నిలుస్తున్న ఆలీవ్ రిడ్లే తాబేలు బీచ్ ఫెస్టివల్ బారువా తీరంలో రెండో రోజు ఆదివారం కూడా కొనసాగింది. ఈనెల19న మొదలైన ఈ వేడుకలో విద్యార్థులు, స్థానికుల ఉత్సాహభరితమైన పాల్గొన్నారు. తాబేళ్ల సంరక్షణకు తమ వంతు సహకారం అందించాలని జిల్లా అటవీ అధికారి ఎస్ వెంకటేష్ కోరారు. అటవీశాఖ ఆధ్వర్యంలో ట్రీ ఫౌండేషన్ భాగస్వామ్యంతో చేపట్టిన తాబేలు గుడ్ల సంరక్షణకు జిల్లాలో 13 సంరక్షణ కేంద్రాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆలివ్ రిడ్లీ తాబేలు ఒడ్డుకు వచ్చి ఇసుకల్లో సుమారు 80 నుంచి 120 గుడ్ల వరకు పెట్టి వాటిని ఇసుకతో కప్పిపెట్టి మరలా సముద్రంలోకి వెళ్లిపోతాయన్నాఉ. ప్రతిరోజు ఉదయం తీరంలో వాలంటీర్స్ వాటి అడుగుజాడలను బట్టి గుడ్లు పెట్టిన ప్రదేశాన్ని గుర్తించి వాటిని సేకరించి సంరక్షణ కేంద్రాల్లో భద్రపరుస్తారని చెప్పారు. ఇవి సుమారు 45 నుండి 50 రోజుల సమయంలో పిల్లలుగా మారుతాయి. వీటికి ఇతర ప్రాణుల నుండి హాని లేకుండా సంరక్షణ కేంద్రాలలో ఇసుకలో కప్పిపెట్టి ప్రతిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తారన్నారు. ఈనెల 19 వ తేదీ నుండి వచ్చేనెల 20వ తారీకు వరకు ప్రతిరోజు ఉదయం 5.15 గంటల నుండి 6 గంటల సమయం మధ్యలో ఈ పిల్లలను సముద్రంలోకి విడిచిపెట్టడం జరుగుతుందని ప్రజలను విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని తిలకించవచ్చని తెలిపారు. ఈ అద్భుత దృశ్యాన్ని తిలకించిన విద్యార్థులు, తాబేళ్ల పట్ల మరింత ప్రేమ, బాధ్యత కలిగి ఉంటారని పేర్కొన్నారు.

### హ్యాచరీల సందర్శనకు ఆహ్వానం

శ్రీకాకుళం జిల్లాలో గుర్తించిన 13 తాబేలు హ్యాచరీలలో మే 20 వరకు ప్రతిరోజు ఉదయం 5.15 నుంచి 6.00 గంటల మధ్య తాబేలు పిల్లలను సముద్రంలోకి విడుదల చేసే కార్యక్రమాలు జరుగుతాయి. బుదగట్లపాలెం నుండి దిబ్బలపాలెం వరకు వరకు ఉన్న ఈ హ్యాచరీల వివరాలను ఫారెస్ట్ శాఖ తెలియజేసింది. ప్రజలు తమ సమీపంలోని హ్యాచరీలను సందర్శించి, ఈ అద్భుతమైన దృశ్యాన్ని చూడవచ్చని సంబంధిత అధికారులు తెలియజేశారు.





## వాహనాల తనిఖీ

**భామిని, ఏప్రిల్ 20 (వార్త):** నులకజోడు సెంటరుతో పాటు పలు గ్రామాల్లో ఏబి రోడ్డుపై బత్తిలి ఎస్ఐ డి.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాలను ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని, కేసులు నమోదు చేస్తామన్నారు. ఆయన వెంట ట్రైనింగ్ ఎస్ఐలు, బత్తిలి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐదుగురుపై కేసు నమోదు

**సంతబొమ్మాళి, ఏప్రిల్ 20 (వార్త):** మర్రిపాడు సమీపంలో కోడి పందాలు నిర్వహించిన ఐదుగురుపై కేసు నమోదు చేసినట్లు నౌపడ ఎస్సై నారాయణస్వామి ఆదివారం తెలిపారు. కోడిపందాలు ఆడుతున్నట్లు సమాచారం రావడంతో పకడ్బందీగా పోలీసులు వెళ్లి 3210 నగదు, నాలుగు కోళ్లను నిర్వాహకులు నుండి స్వాధీనం చేసుకున్నారు.

## ఆటో, ద్విచక్ర వాహనం ఢీ

**మెళియాపుట్టి ఏప్రిల్ 20 (వార్త):** ద్విచక్ర వాహనం, ఆటో ఢీకొన్న సంఘటనలో పడాల విజయ్ కుమార్ అనే విద్యార్థి తోపాటు మరో వ్యక్తి గాయాలపాలైన సంఘటనకు సంబంధించింది పలువురు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన విజయకుమార్ పెద్దమడిలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఆదివారం వ్యక్తిగత పని నిమిత్తం తన మామ ఐన శ్రీనుతో ద్విచక్ర వాహనంపై మెలియాపుట్టి వచ్చి, కొత్తూరు గ్రామానికి తిరుగు ప్రయాణంలో వెళుతుండగా మార్గమధ్యలో ఏకలవ్య పాఠశాల సమీపంలో మర్రిపాడు నుంచి మెలియాపుట్టి వస్తున్న ఓ ఆటో, ద్విచక్ర వాహనం బలంగా ఢీకొన్నాయి. ద్విచక్ర వాహనం నడుపుతున్న శ్రీనుకి స్వల్ప గాయాలు కాగా వెనుకనున్న విజయకుమార్‌కు కాలు విరిగిపోవడంతో 108 వాహనంలో టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్య సేవలు కొరకు శ్రీకాకుళం రిమ్స్ కి తరలించినట్లు తెలిపారు.



## అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్‌తో అప్రమత్తం




**గార, ఏప్రిల్ 20(వార్త):** అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చిన ఫోన్ కాల్స్ పై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ జనార్దనరావు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ఎస్.డి.ఎన్.పేటలో సైబర్ నేరాలపై గ్రామస్థులతో ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా బ్యాంకులకు సంబంధించిన వ్యక్తిగత సమాచారం,ఓటీపీ నంబర్లు అడిగితే సమాచారం ఇవ్వకూడదన్నారు. కొంత మంది కొన్ని నకిలీ కంపెనీలను ఏర్పాటు చేసి ఎక్కువ వడ్డీ ఇస్తామని ఆశ పెట్టి లక్షల రూపాయిలు వసూలుచేసి మకాం మార్చేస్తున్నారని అటువంటి వ్యక్తులు నుంచి జాగ్రత్తగా ఉండాలన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల

**శ్రీకాకుళం, ఏప్రిల్ 19(వార్త):** డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఆదివారం విద్యాశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 16,347 ఉద్యోగాల భర్తీ చేయనుంది. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో పాఠశాల విద్యాశాఖ విభాగానికి సంబంధించి 458 ఉపాధ్యాయ ఉద్యోగాలను డీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్నారు. అలాగే ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ్ ద్వారా మరో 85 పోస్టులు మొత్తంగా 543 ఉద్యోగాలు భర్తీ చేస్తారు. ప్రభుత్వ, జడ్పీ, ఎంపీపీ యాజమాన్యం పరి?ధిలోగల పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌కు సంబంధించి తెలుగు 31, హిందీ- 11, ఇంగ్లీషు-64, గణితం -33, భౌతికశాస్త్రం- 14, బయాలజీ -32, సోషల్ -66, ఫిజికల్ ఎడ్యుకేషన్ -81, ఎస్జీటీలు -72 పోస్టులు మొత్తం 407 భర్తీ చేయనున్నారు. అలాగే మునిసిపాలిటీ పరిధిలోని పాఠశాలలో తెలుగు -3, హిందీ- ఒకటి, ఇంగ్లీషు - ఒకటి, బయాలజీ- ఒకటి, సోషల్ -5, ఫిజికల్ ఎడ్యుకేషన్ -1, ఎస్జీటీలు -39 మొత్తం 51 పోస్టులు ఉన్నాయి. ట్రైబల్ వెల్ఫేర్‌కు సంబంధించి ఇంగ్లిష్ -12, మ్యాథ్స్ -13, పీఎస్ -10, బయాలజీ-12, సోషల్ -5, ఎస్జీటీ -33 చొప్పున 85 పోస్టులు భర్తీ కానున్నాయి.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



* కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు * భారత రాజకీయ చరిత్రకు వన్నె తెచ్చిన ఘనత చంద్రబాబు సొంతం * శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ * జిల్లా టీడీపీ కార్యాలయంలో ఘనంగా సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు * జిల్లావ్యాప్తంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు * ఆలయాల్లో పూజలు * పేదలకు అన్న, వస్త్రదానం

# సీఎం చంద్రబాబు గొప్ప పాలనాదక్షుడు

శ్రీకాకుళం, ఏప్రిల్ 20 (వార్త): గొప్ప ప్రజాపాలనాదక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. నారా చంద్రబాబునాయుడు 75వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా 80 అడుగుల రోడ్డులోని టీడీపీ జిల్లా కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కలమట వెంకటరమణ అధ్యక్షతన ఆదివారం పుట్టినరోజు వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌నాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ భారత రాజకీయ చరిత్రకు వన్నె తెచ్చిన పాలనతో... సమసమాజ మానవత్వపు భావనలతో... వెనుకడుగు వేయని పోరాటపటిమతో, సాధించేవరకు విరామం ప్రకటించని కార్యదక్షతతో... కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చే అధినేత, తెలుగు వెలుగు నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. 75వ వసంతంలోకి అడుగు పెడుతున్న ఆయన రాజకీయ ప్రస్థానం ఒక సుదీర్ఘ గాథ అని కొనియాడారు. నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో కొనసాగుతూ.. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ, తనదైన ముద్ర వేశారని అన్నారు. ఆయన రాజకీయ చతురత, పరిపాలనా దక్షత, ప్రజలను మెప్పించే వాక్చాతుర్యం ఆయనను ఒక ప్రత్యేక నాయకుడిగా నిలిపాయని పేర్కొన్నారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అన్నాక్యాంటీన్ వద్ద పేదలకు భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ముఖ్యంగా.. హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. సైబరాబాద్ నిర్మాణం, హైటెక్ సిటీ స్థాపన ఆయన విజన్‌కు నిదర్శనాలని అన్నారు. ఆయన పరిపాలనా విధానాలు, సంస్కరణలు ఎన్నో రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని చెప్పారు. చంద్రబాబు నాయుడు రాజకీయ జీవితంలో ఎన్నో విజయాలు సాధించారన్నారు. ఆయన ప్రజల నాడిని పసిగట్టగల సమర్థుడని, ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా ఆయన విధానాలు రూపొందించగలరని కొనియాడారు. చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలను ప్రజలు ఆమోదించేలా చేయగలరని, ఆయన రాజకీయ వ్యూహాలు, ప్రత్యర్థులను ఎదుర్కొనే తీరు ఎంతోమందికి ఆదర్శం అని పేర్కొన్నారు.








Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546